షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 27 ఆగష్టు 2024 ఎజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

# జమ్మూకశ్మీర్ అభ్యర్థుల జాబితాను వెనక్కు తీసుకున్న బీజేపీ

ఉదయం 44 మందితో అభ్యర్థుల జాబితా విడుదల

మధ్యాహ్నానికే ఉపసంహరించుకున్న బీజేపీ అధిష్ఠానం

పదిహేను మంది అభ్యర్థుల పేర్లతో కొత్త లిస్ట్ విడుదల



జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సోమవారం ఉదయం అభ్యర్థుల జాబితా ప్రకటించిన బీజేపీ అధిష్ఠానం.. మధ్యాహ్నానికే మాట మార్చింది. జాబితాను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. సవరించిన పేర్లతో త్వరలోనే మరో జాబితా విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ నిర్ణయం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో పలు ఊహాగానాలకు దారితీసింది. కాగా, మోదీ సర్కారు మూడో టర్మ్ లో ఇప్పటికే పలు అంశాలపై కేంద్రం యూటర్న్ తీసుకుంది. బీజేపీ కూడా పలు నిర్ణయాలను వాపస్ తీసుకుంది. తాజాగా జమ్మూకశ్మీర్ అభ్యర్థుల జాబితాను ఉపసంహరించుకుంది. ఆ కాసేపటికే మళ్లీ 15 మంది అభ్యర్థుల పేర్లతో ఫ్రెష్ లిస్ట్ ను విడుదల చేసింది.

**అసలేం జరిగిందంటే..**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. మూడు రోజుల కిందట తొలి విడత పోలింగ్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో జమ్మూకశ్మీర్ లో ఎన్నికల హడావుడి నెలకొంది. మేనిఫెస్టో విడుదల, అభ్యర్థుల జాబితాల ప్రకటనలతో అన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలోనే బీజేపీ కూడా సోమవారం ఉదయం 44 మంది అభ్యర్థులతో జాబితా ప్రకటించింది. అయితే, మధ్యాహ్నం ఈ జాబితాను వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

ఈ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేస్తామని కాంగ్రెస్- నేషనల్ కాన్ఫరెన్స్ ఇప్పటికే ప్రకటించాయి. అయితే, ఇరు పార్టీల మధ్య సీట్ల పంపకం విషయంలో పేచీ ఏర్పడింది. అప్రమత్తమైన కాంగ్రెస్ అధిష్ఠానం.. సోమవారం ఉదయం ఇద్దరు సీనియర్ నేతలను కశ్మీర్ కు పంపించింది. చర్చల తర్వాత సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరిందని మధ్యాహ్నం కాంగ్రెస్, ఎన్సీ పార్టీలు ప్రకటించాయి. ఈ ప్రకటన తర్వాత బీజేపీ తన అభ్యర్థుల జాబితాను వెనక్కి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.



## శ్రీ కృష్ణ భగవానుడి ఆశీస్సులుండాలి

రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్ కృష్ణాష్టమి శుభాకాంక్షలు

( అమరావతి, ఆగస్టు 26):

తాడేపల్లి: రాష్ట్రంపైన, ప్రజలపైన శ్రీ కష్ణ భగవానుడి ఆశీస్సులు ఉండాలని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో సంతోషకరంగా ఈ పండుగ జరుపుకోవాలని ఆయన అభిలషించారు. రాష్ట్రంపైన, ప్రజలపైన శ్రీ కష్ణ భగవానుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

## ఆరు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు

తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు

గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం

ఉత్తర తెలంగాణలో అక్కడక్కడా భారీ వర్షాలు



తెలంగాణలో రానున్న ఆరు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆగస్టు 26, 27 తేదీల్లో ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉంది తెలిపింది.

27వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. మగంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశముందని వెల్లడించింది. 28వ తేదీ నుంచి 29వ తేదీ మధ్య ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

29 నుంచి 30వ తేదీ మధ్య ఆదిలాబాద్ కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ..

-మిగతా2లో



## రేపు కవిత బెయిల్ పిటిషన్‌పై కోర్టులో విచారణ

కవిత తరపున వాదనలు వినిపించనున్న ముకుల్ రోహత్గీ

ఢిల్లీకి బయలుదేరిన కేటీఆర్, హరీశ్ రావు

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కవిత తరపున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. రేపు కోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు ఢిల్లీ వెళుతున్నారు. జైల్లో ఉన్న కవిత ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. ఆమెను ఈ నెల 22న ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. భర్త అనిల్ సమక్షంలో పరీక్షలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు జైలుకు తరలించారు. అంతకుముందు, జూలై 16న తొలిసారి అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రిలో చికిత్స అందించారు.

## 'హైడ్రా' పని భేష్... రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గొద్దు

సీపీఐ నారాయణ

హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై ప్రశంసలు

సీఎం రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ




సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తాజాగా హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా చేస్తున్న పని భేష్ అని కొనియాడారు. "నగరంలో చెరువులు, నాలాలు కబ్జా చేయడం వల్ల వర్షపు నీరు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి! అరగంట వర్షం పడితే ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయి నగరం ముంపునకు గురవుతోంది. ఆ సమయంలో ప్రజల అవస్తలు వర్ణనాతీతం. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చి మంచి పని చేసింది. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారు. ఆయన ఎట్టిపరిస్థితుల్లో పులి మీద నుంచి దిగకూడదు. దిగితే మింగేసే ముప్పు పొంచి ఉంది. ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులు కబ్జా చేసి కార్యాలయాలు నడుపుతున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు రాష్ట్ర సర్కార్ అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. ఇక హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూడా కూల్చివేస్తున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపించాలి" అని చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో సీజనల్ వ్యాధులపై కీలక డేటా విడుదల

హైదరాబాద్‌లో 1,852 హైరిస్క్ డెంగ్యూ కేసులు నమోదు

152 చికెన్ గున్యా, 191 మలేరియా కేసులు నమోదైనట్లు వెల్లడి

తెలంగాణలో సీజనల్ వ్యాధులపై హెల్త్ డిపార్టుమెంట్ కీలక డేటాను విడుదల చేసింది. ఈ క్యాలెండర్ ఏడాదిలో ఇప్పటి వరకు నమోదైన డెంగ్యూ కేసు వివరాలను వెల్లడించింది. జనవరి 1వ తేదీ నుంచి నిన్న... ఆగస్ట్ 25 వరకు 5,372 కేసులు నమోదైనట్లు తెలిపింది. ఇందులో హైరిస్క్ డెంగ్యూ కేసులు కూడా ఉన్నట్లు తెలిపింది. హైరిస్క్ డెంగ్యూ కేసులు హైదరాబాద్‌లో 1,852, సూర్యాపేటలో 471, మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 426, ఖమ్మంలో 375, నల్గొండలో 315, నిజామాబాద్‌లో 286, రంగారెడ్డిలో 232, జగిత్యాలలో 185, సంగారెడ్డిలో 160, వరంగల్‌లో 110 డెంగ్యూ కేసులు నమోదైనట్లు వెల్లడించింది. తెలంగాణలో చికెన్ గున్యా కేసులు 152, మలేరియా కేసులు 191 నమోదైనట్లు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహించగా 1.42 కోట్లకు పైగా ఇళ్లను వైద్య బృందం సందర్శించింది. ఈ సర్వేలో 2.65 లక్షల మందికి పైగా జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు.




## ఘనంగా కృష్ణాష్టమి

అడ్డాకులలో ఉట్టి కొడుతున్న యాదవ యువకులు

- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు
- గ్రామాల్లో ఉట్ల సంబురం
- పోతులమడుగు, అడ్డాకులలో ఉట్టి కొట్టిన చిన్నారులు, యాదవ సంఘం సభ్యులు



# తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు

-మొదటి పేజి తరువాయి

ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

30 నుంచి 31వ తేదీ మధ్య ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలి వీచే అవకాశముందని తెలిపింది.

ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.



31వ తేదీ నుంచి సెప్టెంబర్ 1వ తేదీ మధ్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉత్తర తెలంగాణలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది.

# హైదరాబాద్ లో ఉన్న ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం

**తెలంగాణలో టీడీపీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్**
**టీటీడీపీ నేతలతో నిన్న రెండు గంటల సేపు సమావేశం**
**ఈ మధ్యాహ్నం అమరావతికి వెళ్లనున్న చంద్రబాబు**
**జనసేన నేతలతో భేటీ అవుతున్న పవన్**
**రేపు ఉదయం ఏపీకి వెళ్లనున్న జనసేనాని**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇద్దరూ హైదరాబాద్ లోనే ఉన్నారు. ప్రస్తుతం చంద్రబాబు జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఉన్నారు. రెండు రోజులుగా హైదరాబాద్ లోనే ఉన్న చంద్రబాబు పలు కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నారు. ముఖ్యంగా తెలంగాణలో టీడీపీని బలోపేతం చేసే అంశంపై ఆయన పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. ఈ అంశం గురించే ఆయన వీలు చిక్కినప్పుడల్లా హైదరాబాద్ కు వస్తున్నారు. ఇక్కడకు వచ్చినప్పుడల్లా తెలంగాణ టీడీపీ నేతలతో సమావేశమవుతున్నారు.

నిన్న కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో టీడీపీ ముఖ్య నేతలతో చంద్రబాబు దాదాపు రెండు గంటల సేపు సమావేశమయ్యారు. తెలంగాణలో టీడీపీ బలోపేతం, సభ్యత్వ నమోదు తదితర అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ నుంచి వెళ్లిపోయిన వారిని తిరిగి పార్టీలోకి ఆహ్వానించాలని ఆయన సూచించారు. కొత్తవారిని చేర్చుకోవడంపై కూడా దృష్టి సారించాలని చెప్పారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి ఇక్కడకు వచ్చి సమీక్ష నిర్వహిస్తానని నేతలకు చంద్రబాబు తెలిపారు. ఏపీలో టీడీపీ గెలిచిన తర్వాత... తెలంగాణలో కూడా ఆ పార్టీకి ఊపు వచ్చింది. ఈ మధ్యాహ్నం 2.30 గంటలకు ఆయన అమరావతికి బయల్దేరనున్నారు. మరోవైపు పవన్ కూడా హైదరాబాద్ లోని తన నివాసంలో ఉన్నారు. జనసేన నేతలతో ఆయన సమావేశమవుతున్నారు. వాస్తవానికి




ఈరోజు ఆయన అమరావతికి వెళ్లాల్సి ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన తన షెడ్యూల్ ను మార్చుకున్నారు. రేపు ఉదయం 8.30 గంటలకు పవన్ బేగంపేట్ విమానాశ్రయం నుంచి అమరావతికి బయల్దేరనున్నారు.

# పాక్‌లో దారుణం.. వాహనాలను తనిఖీ చేసి 23 మందిని కాల్చి చంపిన ఉగ్రవాదులు..

**బలూచిస్థాన్ ప్రావిన్సులోని ముసాఖైల్ జిల్లాలో ఘటన**
**పంజాబ్(పాక్) నుంచి వస్తున్న వాహనాలే లక్ష్యం**
**పది వాహనాలకు నిప్పు**
**బలూచిస్థాన్ ఆర్మీ పనేనని అనుమానం**

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్సులో ఉగ్రవాదులు చెలరేగిపోయారు. ముసాఖైల్ జిల్లాలో 23 మందిని కాల్చి చంపారు. ఈ ఘటనలో మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. బస్సులు, ట్రక్కులు, వ్యాన్లను ఆపిన ఉగ్రవాదులు అందులోని ప్రయాణికులను తనిఖీ చేసి తమ జాతి కాని వారిని కాల్చి చంపారు. పంజాబ్ (పాక్) నుంచి వస్తున్న వాహనాలను ఆపి ఉగ్రవాదులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. పది వాహనాలకు నిప్పు పెట్టారు.

ఈ ఘటన వెనక బీఎల్ఏ (బలూచ్ లిబరేషన్ ఆర్మీ) ఉగ్రవాదులు ఉన్నట్టు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఈ గ్రూపు చాలా బలంగా ఉంది. ఈ ఘటనను బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తి ఖండించారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటన





వెనకున్న ఉగ్రవాదులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారి తప్పించుకోలేరని తేల్చి చెప్పారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి బీఎల్ఏ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

# కృత్రిమమేధ కాలంలో కమ్యూనిస్టులు

'రెండుకాళ్ళ జీవులు ప్రమాదకరమైనవిబీ నాలుగుకాళ్ళ జీవులు గొప్పవి' అని జార్జ్ ఆర్వెల్ నవల ' లో జంతువులన్నీ కలిసి ఒక తీర్మానం చేస్తాయి. కాళ్ళు రెక్కలు తోకలు మాత్రమే కాదు సృష్టిలో మనుషులకు ఇతర జీవులకు తేడాలను చూడాలనుకుంటే అనేకానేక వైవిధ్యాలు కనిపిస్తాయి. జంతువులు గుంపులుగా సంచరిస్తాయిబీ మనుషులు సమాజంగా కొనసాగుతారు. ఇతర జీవులు సంతతిని కని వాటి జీవిక కోసం ఆహారాన్ని సేకరిస్తాయి. మనిషి ఆహార సేకరణతో ఆగిపోడుబీ అవసరమైనప్పుడు తానే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తాడు. ఉత్పత్తి అవసరాల కోసం పనిముట్లను, యంత్రాలను సృష్టిస్తాడు. 'పనిముట్లను తయారు చేసే జీవి మనిషే' అని బెంజమిన్ ఫ్రాంక్లిన్ (1706– 90 అమెరికా రాజనీతిజ్ఞుడు, రచయిత, శాస్త్రవేత్త) అన్నాడు. ఆయన అంతటితో ఆగలేదు. 'మనిషి సృష్టికర్త' , 'మనిషి ఆలోచనాపరుడు' అని కూడా అన్నాడు.

తొలి పనిముట్ల నుంచి నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) సాఫ్ట్‌వేర్ దాకా యంత్రాల చరిత్రలో అనేక తరాలు సాగిపోయాయి. ప్రతి తరంలోనూ యంత్రాలు సమాజంలో కొత్త ఆలోచనల సంచయానికి కూడ దోహదం చేస్తాయి. పారిశ్రామిక విప్లవం సంభవించి వుండకపోతే డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్నీ, ఫ్రాయిడ్ మనోవిశ్లేషణను, కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయగలిగేవారు కాదు. యంత్రాల అభివృద్ధి–మనిషి ఆలోచనల విస్తృతి మధ్య ఒక అవినాభావ సంబంధం ఉంటుంది.

యంత్రాలు, సాంకేతికతలు మానవ సంబంధాలనూ తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ముందు అవి సంపద సృష్టికి దోహదపడతాయి. మరోవైపు, సంపద పంపిణీ మనుషుల్ని విభజిస్తుంది. కొన్ని సమూహాలు యజమానులుగా అవతరిస్తే మిగిలిన సమూహాలు సేవకులుగా మారిపోతాయి. యంత్రాలు తమ అధీనంలో ఉంటాయి కనుక యజమాని సమూహం సహజంగానే తెలివైనదిగా మారుతుంది. ఏ రంగంలో అయినాసరే తమ ప్రయోజనాల గురించి యజమానులకు ఉన్నంత స్పృహ సేవకులకు వుండదు. సకల రంగాల యజమానుల మధ్య ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఒక ఐక్యత వుంటుంది. సకల వ్యవస్థల యజమానులు క్రమంగా ఏకమవుతుంటారు.



అన్ని రంగాలలోని సేవకులు తాము కూడ యజమానులయ్యేందుకు కొంత తాపత్రయపడడం సహజం. సమాజంలో యజమానులయ్యే అవకాశం కొందరికి మాత్రమే ఉంటుందనీ అత్యధికులు సేవకులుగానే ఉండాల్సి వస్తుందనీ అర్థం కావడానికి చాలా కాలం పడుతుంది. అప్పుడు సమాజంలో సమానత్వం, సోదరభావం అనే ఆలోచనలు అపారంగా వికసిస్తాయి.

## సత్య సాయి జిల్లా ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్ పి శ్రీ మతి వి.రత్న



శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రాంతాల్లో ఉన్నఇంటిల్లపాది సుఖసంతోషాలతో పర్వదినాన్ని జరుపుకోవాలని సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి .రత్న అన్నారు సత్యసాయి జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబాలు , మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న తెలిపారు " శ్రీకృష్ణ జన్మాష్టమి" శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టసుఖాలు, గెలుపోటములు సమస్థితిలో చూడటమే శ్రీకృష్ణుని యొక్క తత్వమని .. ఇది అందరికీ స్ఫూర్తిదాయకం ఆచరణీయమన్నారు . అందరూ సుఖసంతోషాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఆనందంగా ఇంటిల్లపాది జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రత్న ఆకాంక్షించారు.

## ఘనంగా మధర్ థెరిస్సా జయంతి వేడుకలు



: తన సేవా కార్యక్రమాలతో ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహనీయురాలు మధర్ థెరిస్సా అని మండపేట నియోజకవర్గ కూటమి నాయకులు పైడిమళ్ళ సతీష్, ముమ్మిడివరపు నారాయణరావు, పెందుర్తి ప్రదీప్, మొరాంపూడి సూరిబాబు కు పేర్కొన్నారు. మండపేట 8వ వార్డు లో నిర్వహించిన మధర్ తెరిస్సా జయంతి వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మధర్ థెరిస్సా విగ్రహానికి పూల మాలలు వేసి వారు నివాళులు అర్పించారు. అనంతరం స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ గంగాధర్, దూళి ప్రవీణ్, కందుకూరి గంగరాజు, విప్పర్తి ప్రశాంత్ కుమార్, డొక్కా శ్రీను, గోశాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి

మహబూబ్‌నగర్ టౌన్/చిన్నచింతకుంట/జడ్చర్ల/అడ్డాకుల/నవాబ్‌పేట/భూత్పూర్, ఆగస్టు 26 : జిల్లా వ్యాప్తంగా సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభ మయ్యాయి. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో పలువురు కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. పట్టణం లోని పద్మావతికాలనీ శ్రీకృష్ణమందిరంలో సోమవారం వేడుకలు ప్రారంభమయ్యాయి. వేడుకల సందర్భంగా భక్తులు కృష్ణమందిరానికి చేరుకొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. మంగళవారం ప్రత్యేక పూజలు, బుధవారం ఉదయం పూజలు, సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించనున్నామని నిర్వా హకులు తెలిపారు. స్థానిక దివ్యాంగుల పాఠశాలలో కూడా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ పట్టణ అధ్యక్షుడు భూషన్‌పాండే పాల్గొన్నారు. చిన్నారులు కృష్ణుని వేషధారణ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. త్రైతసిద్ధాంతం ఆధ్వ ర్యంలో పద్మావతి కాలనీలోని నాగ్యానాయక్ ఇంట్లో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ వేడుకలు వచ్చేనెల వరకు నిర్వహించి, ప్రత్యేక వాహనంలో విగ్రహాన్ని ఉంచి ర్యాలీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొందరు తమతమ ఇళ్లల్లో చిన్నారులకు కృష్ణుని వేషధారణ చేసి మురిసిపోయారు.

**వీహెచ్‌పీ ఆధ్వర్యంలో శోభాయాత్ర**

విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని శివశక్తినగర్‌లోని కార్యాలయంలో పరిషత్ అధ్యక్షుడు కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా శ్రీకృష్ణుడు చిత్రపటానికి పూజలు నిర్వహించారు. కృష్ణుని జన్మాష్టమి రోజే 60 సంవత్సరాల క్రితం విశ్వహిందూ పరిషత్‌ను స్థాపించడం జరిగిందని మద్ది యాదిరెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక గడియారం చౌరస్తా వరకు శోభాయాత్ర నిర్వహించారు. యాత్రలో పిల్లల కోలాటాలు, భక్తుల భజనలు చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చిన్నచింతకుంట మండలంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆంజనేయస్వామి ఆలయంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అ నంతరం కృష్ణున్ని ఊయలలో వేసి, ప్రత్యేక భజనలు నిర్వహించారు. అదేవిధంగా, రామలింగేశ్వరస్వామి, అమ్మాపూర్ గ్రామ సమీపంలోని కురుమూర్తి వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో కృష్ణాష్టమి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. జడ్చర్ల పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలోని శ్రీకృష్ణ మందిరం, సంతోషిమాత దేవాలయం, సరస్వతి శిశుమందిరంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత దేవాలయంలో చిన్నికృష్ణుడికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణుడికి డోలారోహణము, శ్రీకృష్ణతులాభారం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలతో పూజలకు హాజ రయ్యారు. సరస్వతి శిశుమందిరంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అడ్డాకుల మండలంలో యాదవులు, భక్తులు సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సంబురాలను ఘనంగా నిర్వహించారు. యాదవ కమ్యూనిటీ భవ నంలో నిర్వహించిన ప్రత్యేక పూజా, ఉట్టి ఊరేగిం పులో జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి పాల్గొ న్నారు. అనంతరం ఉట్టిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. డప్పువాయిద్యాలతో దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొని, దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవాబ్‌పేటలోని కొండాపూర్ చౌరస్తాలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు ముంత యాదయ్య ఆధ్వర్యంలో యాదవ జెండా ఎగురవేసి కృష్ణాష్టమి వేడుకల ఆవశ్యకతను గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో సంఘం నాయకుడు మల్లేష్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు మెండె లక్ష్మయ్య, మెండె అంజయ్య, బంక నర్సింహులు, వెంకటయ్య, కేశవులు తదితరులున్నారు. భూత్పూర్ మండలం పోతులమడుగు వేణుగో పాలస్వామి దేవాలయంలో గ్రామస్థులు, భజన భక్తులు వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని పల్లకీలో ఊరేగించారు. మద్దిగట్ల గ్రామంలో గ్రామానికి చెందిన కేసీరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మంజులారెడ్డి, గ్రామంలో అన్నివర్గాల ప్రజల ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అదేవిధంగా మునిసిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల ను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. పోతులమడుగు గ్రామంలో ఉన్న వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మనెమోని సత్యనారాయణ, పోలీస్ వెంకట్‌రెడ్డి, ఆలయ ఈవో నర్సిములు, భక్తుల సమక్షంలో కనుల పం డువగా నిర్వహించారు. చిన్నారులు ఉట్లు కొట్టేందుకు పోటీపడ్డారు. ఉట్లు కొట్టిన చిన్నారులకు పాలు, వెన్న అందించారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**
ఒంగోలుకి విచ్చేసిన జాతీయ మానవ హక్కుల కమీషన్ (ఎన్.హెచ్.ఆర్.సీ) చైర్ పర్సన్ విజయ భారతి సయాని సోమవారం ఒంగోలు వచ్చారు. స్థానిక ఎన్.ఎస్.పీ. గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆమెను గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు చర్చించారు.

# నిరుద్యోగులను మోసం చేసిన బాలినేని అనుచరురాలు షేక్ సల్మా సుల్తానా

### మాజీ ఎమ్మెల్యే టీజే సుధాకర్‌బాబు పీఏ బండారు సురేష్ అక్రమ బాగోతాలపై సిట్ దర్యాప్తు చేయించాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**
ఉద్యోగాలు ఇప్పిస్తానని జిల్లా వ్యాప్తంగా పలువురు నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి, మోసం చేయడమే గాక ఫేక్ జాబు లెటర్లు సృష్టించి, లక్షల రూపాయలు దండుకొని నిరుద్యోగులను మోసం చేసిన బాలినేని అనుచరురాలు వైసీపీ పార్టీ మహిళా నాయకురాలు షేక్ సల్మా సుల్తానా, మాజీ ఎమ్మెల్యే టి.జె. సుధాకర్ బాబు, పి.ఎ. బండారు సురేష్ అక్రమాలపై సిట్ దర్యాప్తును కోరుతూ స్థానిక కలెక్టరేట్ వద్ద ముస్లిం జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో పలువురు బాధితులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీఎం రాష్ట్ర కన్వీనర్ షేక్ మహమ్మద్ బుజ్జి మాట్లాడుతూ బాపట్ల జిల్లా, ఇంకొల్లు మండలం, ఇడుపులపాడు గ్రామానికి చెందిన దొంతాల మహేష్కు మద్దిపాడు మండల తహశీల్దారు కార్యాలయంలో వి.ఆర్.ఓ. పోస్టు, దొంతాల మనోహర్, కనిగిరికి చెందిన ఒగ్గు వెంకటేశ్వర్లు కమ్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు రూ.23,00,000లు షేక్ సల్మా సుల్తానా తన ఫోన్ పే అకౌంట్లోకి పలు దఫాలుగా వేయించుకొని ప్రకాశం జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్ జాబు లెటరు ఇచ్చిందని, చూస్తూ అది ఫేక్ అని తెలిసి ప్రకాశం జిల్లా ఎస్.పి. బాపట్ల జిల్లా ఎస్.పిలను కలిసి ఫిర్యాదు చేయగా, వారిపై కేసు నమోదు చేసారని, అంతేగాక ఒంగోలుకు చెందిన జంగిటి శ్రీను, సుంకర బాల కోటయ్య, కనిగిరికి (తరువాయి 4లో...)






# 'చావు డప్పు' కొడుతున్న చేనేత

# చీరాలలో చేనేత సంక్షోభం

### మూడు నెలల్లో పదమూడు ఆత్మహత్యలు
### ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే
### రాష్ట్ర చేనేత జన సమాఖ్య



**(షణ్ముఖ వెలుగు, చీరాల, ఆగస్టు 26)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి వ్యతిరేకమైన, విధానపరమైన నిర్ణయాల వలనే చేనేత పరిశ్రమ రోజు రోజుకి కుంటుపడుతోందని, గత్యంతరం లేక కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రాష్ట చేనేత జన సమాఖ్య వ్యవస్థాపకులు ఆరోపించారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు రోజువారి పని లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, కరోనా సంక్షోభం ముందు నెలకు 25 నుంచి 26 రోజులు పని దినాలుగా ఉన్న స్థితి నుంచి నేడు నెలకు 14 నుండి 15 రోజులే మాస్టర్ వీవర్స్ పని కల్పిస్తున్నారని, అంటే దాదాపు నెలకి 11 నుండి 12 రోజులు పని దినాలను చేనేత కార్మికులు కోల్పోతున్నారని మోహనరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా పని తగ్గిపోయడం వలన చేనేత కార్మికులకు నెలవారీ సంపాదన మరింతగా తగ్గి చాలీచాలని మజూరీలతో కుటుంబ పోషణకు, పిల్లల చదువులకు చాలక (తరువాయి 4లో...)

## ఇసుక వేలం పాటలపై విచారణకు ఆదేశం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 26)**
జరుగుమల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైగా రజియా సుల్తానా విధులు నిర్వహించిన సమయంలో జరిగిన ఇసుక అక్రమ దందాపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. అప్పటి జరుగుమల్లి తహశీల్దార్, ఎస్ఐ కుమ్మక్కై జరిపిన అక్రమ ఇసుక రవాణా దందా, తప్పుడు పద్ధతిలో నిర్వహించిన పట్టుబడిన ఇసుక వేలం పాటలపై పూర్తిస్థాయి విచారణ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ వేటపాలెంకు చెందిన జర్నలిస్ట్ యన్ నాగార్జున చేసిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ చేసి రిపోర్ట్ చేయాలని ఒంగోలు ఆర్.డి.ఓను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియ ఆదేశించారు. ఒంగోలు జిల్లాలోని జరుగుమల్లి మండలంలో 2020 నుండి 2021 వరకు అధికార విధులు నిర్వహించిన జరుగుమల్లి, తహశీల్దార్ జరుగుమల్లి యస్సై కుమ్మక్కై అక్రమ ఇసుక రవాణా చేయుచూ పట్టుబడిన ట్రాక్టర్లు, లారీలు, ఎడ్లబండ్లు , సెబ్ అధికారుల చేత పట్టుబడిన ట్రాక్టర్లు, లారీలు, ఎడ్లబండ్లు తాలూకు పట్టుబడిన అక్రమ ఇసుకను తప్పుడు పద్ధతిలో వేలం వేసి, పట్టుబడిన యావత్తు వాహనాలలోని అక్రమ రవాణా ఇసుకను, అక్రమ పద్ధతుల్లో సొంత మధ్యవర్తులను ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు అమ్మకాలు జరిపి అక్రమాలకు పాల్పద్దారని జర్నలిస్ట్ యన్.నాగార్జున ఫిర్యాదులో ఆరోపించారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించడమే గాక వేలంపాటలలో పోటీ లేకుండా, ఇసుక అక్రమ రవాణాదారులనే వేలం పాటలలో పాల్గొనే విధంగా తక్కువ ధరకే వేలం పాటలు ముగించి తద్వారా ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం జరగడానికి కారకులయ్యారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై (తరువాయి 4లో...)

# అవి బార్లా.. రెస్టారెంట్లా..?

### ప్రభుత్వ వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు
### దాబాల్లో కస్టమర్లకు గోప్యంగా విక్రయం
### ధర, సీసా పరిమాణాన్ని బట్టి రూ.50-100 వరకు అదనంగా వసూలు
### ముడుపులు తీసుకుంటూ పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇంచార్జి, ఆగస్టు 26)**
మండలంలోని దాబాలు, రెస్టారెంట్లు మినీ బార్లను తలపిస్తున్నాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మద్యం దుకాణల్లో సిట్టింగ్ రూములను రద్దు చేసింది. ఇది రెస్టారెంట్ నిర్వాహకులకు, చిల్లర దుకాణదారులకు వరంలా మారింది. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, మండల కేంద్రంలో అయితే దాదాపు అన్ని హెూటళ్ళలో మద్యం ప్రియులు కనిపిస్తున్నారు. వ్యాపారం జరుగుతుందనే అత్యాశతో నిర్వాహకులు అనుమతిస్తూ కాష్ చేసుకుం టున్నారు. పోలీసులు కూడా చూసిచూడనట్లు ఉంటున్నారు. మండలంలోని పలు ప్రధాన గ్రామాల్లో రోడ్లు పక్కన ఏర్పాటు చేసిన దాబాలు, రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు, మద్యపానం యథేచ్ఛగా సాగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల పక్కనున్న దాబాలు 12 గంటలూ తెరిచే వుండడంతో గ్రామాలలో ఉన్న దాబాలు, రెస్టారెంట్లు, చిన్న హెూటళ్లలో మద్యం సేవించడానికి నిర్వాహకులు అనుమతిస్తున్నారు. అంతేగాక మద్యం విక్రయాలు (తరువాయి 4లో...)

## మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు మృతి బాధాకరం

### రాజకీయాల్లో కష్టపడి ఎదిగిన వ్యక్తి డేవిడ్ రాజు
### మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 26)**
మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు మృతి బాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఒంగోలు (తరువాయి 4లో...)



# నిరుద్యోగులను మోసం చేసిన బాలినేని అనుచరురాలు షేక్ సల్మా సుల్తానా

చెందిన మారాల రవీంద్ర, కలికి మహేంద్ర, గాలి నాగార్జున, శాంతి నాగార్జున, ఆర్. తిరుపతి రెడ్డి, జ్యోతి, పాలపర్తి శామ్యూల్ రాజ్, తదితరుల నుండి షేక్ సల్మా సుల్తానా, బండారు సురేష్‌ను సుమారు 2 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేశారన్నారు. బాధితులతో ఆమె భర్త షేక్ సుబహాన్, కుమారుడు షేక్ మున్నా తమను బెదిరిస్తున్నారని, మాపైనే కేసులు పెడతావా, మా చేతుల్లో రౌడీలు ఉన్నారు. లక్ష రూపాయలు పడేస్తే మిమ్మల్ని అడ్రస్సు లేకుండా చేస్తారని, మర్యాదగా కేసు వాపసు తీసుకోమని అంటున్నారని బాధితులు వాపోయారు. షేక్ సల్మా సుల్తానా, ఆమె కుమారుడు షేక్ మునా, ఆమె భర్త షేక్ సుబహాన్ల నుంచి తమకు ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని దొంతా మహేష్, దొంతం మనోహర్, ఒగ్గు వెంకటేశ్వర్లు కోరారు. పలువురు నిరుద్యోగుల నుండి షేక్ సల్మా సుల్తానా, బండారు సురేష్-2 కోట్లకు పైగా డబ్బులు వసూలు చేసారని, ఇప్పటికి వారిపై ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేశారని పలువురు బాధితులు ఫిర్యాదు చేయగా ఒంగోలు 1వ పట్టణ పోలీస్ స్టేషన్, తాలూకా పోలీస్ స్టేషన్, నాగులుప్పలపాడు, ఇంకొల్లు, కనిగిరి, సంతనూతపాడు, తదితర పోలీస్ స్టేషన్లలో వారిపై కేసులు నమోదయ్యాయని, నిరుద్యోగులకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిన షేక్ సల్మా సుల్తానా, బండారు సురేష్ అక్రమ దందాలు వెలుగులోకి రావాలంటే సిట్ ఏర్పాటు చేసి, సమగ్ర దర్యాప్తు జరిపితే వారి బాగోతాలు వెలుగులోకి వస్తాయని దొంతాల మహేష్, దొంతాల మనోహర్ పలువురు బాధితులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఇసుక వేలం పాటలపై విచారణకు ఆదేశం

అప్పటి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు చేసినప్పటికీ, విచారణాదికారులు భారీ అవినీతికి పాల్పడి తప్పుడు నివేదికలతో ఫిర్యాదులను బుట్టదాఖలు చేశారని ఫిర్యాదులో తెలిపారు. వాస్తవ సమాచారం కోసం ఫిర్యాదుదారుడు పలుమార్లు సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తులు దాఖలు చేయగా ప్రస్తుత జరుగుమల్లి యస్సై, తహశీల్దార్ కార్యాలయం తప్పుడు సమాచారం ఇచ్చారని నాగార్జున తెలిపారు. ఈ విషయాలపై రాష్ట్ర సమాచార కమీషన్ పలుమార్లు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాస్తవ సమాచారం ఇవ్వకపోవడంతో జరుగుమల్లి పోలీస్ స్టేషన్ రికార్డ్స్ పరిశీలనకు ఉత్తర్వులు జారీ చేయగా, జరుగుమల్లి పోలీస్ స్టేషన్ రికార్డ్స్ పరిశీలన తదుపరి, ఒంగోలు డీఎస్పీ నివేదిక, జరుగుమల్లి తహశీల్దార్ నివేదిక, జరుగుమల్లి ఎస్సై నివేదిక ఒకదానికొకటి సంబంధం లేకుండా తప్పుల తడకగా ఉందని స్పష్టం అయ్యిందనీ నాగార్జున ఆరోపించారు. జరుగుమల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇసుక దందా, తప్పుడు పద్దతిలో నిర్వహించిన వేలం పాటకు బాధ్యులపై చట్టపరమైన చర్యలు గైకొని ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా, ప్రభుత్వ ఆదాయానికి జరిగిన నష్టాన్ని రికవరీకి తగిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ నాగార్జున కలెక్టర్‌ను కోరారు.

# అవి బార్లా.. రెస్టారెంట్లా..?

కూడా జరుపుతున్నారు. ఇందుకోసం సమీపంలోని ప్రభుత్వ వైన్ షాపుల్లో పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేసి దాబాల్లో నిల్వ చేస్తున్నారు.

**క్వార్టర్ అయితే రూ.50-100**

క్వార్టర్ అయితే రూ.50-100, వసూలు చేస్తున్నారు. డాబాల్లో మద్యం సేవించడానికి అనుమతిస్తుండడంతో పలువురు మందుబాబులు ప్రభుత్వ వైన్ షాపులో మద్యం కొనుక్కొని, డాబాల్లోకి వచ్చి తాగుతున్నారు. దీనికి కూడా దాబాల నిర్వాహకులు అభ్యంతరం చెప్పడం లేదు. ఎందుకంటే ఆహార పదార్థాల అమ్మకం ద్వారా ఆదాయం వస్తుందన్నది వారి భావన. దాబాల్లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు, తిరిగి రాత్రి ఏడు గంటల నుంచి లేట్ నైట్ వరకు మద్యం సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. రహదారి పక్కనున్న దాబాలు రాత్రి 11 వరకూ తెరిచే ఉండడంతో వీటిల్లో మద్యం అందుబాటులో ఉంటుంది.

**పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు**

రహదారుల పక్కనున్న హొటళ్లు, రెస్టారెంట్లు, దాబాల్లో మద్యం అమ్మకాలు, వినియోగం జరుగుతున్నా... పోలీసులు, ఎక్సైజ్ శాఖ పట్టించుకునే దాఖలాలు లేవు. మామూళ్ళ మత్తులో జోగుతున్నారనే విమర్శలుఉన్నాయి.మొక్కుబడిగా దాడులు చేయడం, వది లేయడం వెనుక అమ్యామ్యాలు ఉన్నట్లు ఆరోపణలు ఎప్పటినుండో ఉన్నాయి. జిల్లా ఎస్పీ ఈ విషయాలపై సీరియస్‌గా ఉన్నా క్షేత్ర స్థాయిలో పోలీసులు నిర్లక్ష్యం వెనుక ఆంతర్యం ఏమిటనేది చెప్పక్కర్లేదు. యర్రగొండపాలెం, పుల్లల చెరువు మండల కేంద్రాల్లో భోజన హొటళ్ళలో, పబ్లిక్ గానే అక్రమంగా మద్యం అమ్మకాలు,మద్యపానం జరుగు తున్నా పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవు. పోలీసులు కూడా గట్టిగా హెచ్చరించిన దాఖలాలు తక్కువేననే విమర్శలున్నాయి. ఈ విషయాలపై జిల్లా ఎస్పీ స్పందించి అక్రమంగా మద్యం విక్రయాలు, వ్యాపారం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనేలా చూడాలని మహిళలు, ప్రజానీకం కోరుతున్నారు.

# 'చావు డప్పు' కొడుతున్న చేనేత చీరాలలో చేనేత సంక్షోభం

ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటూ అర్ధాకలితో, అనారోగ్యాలతో, అప్పుల ఊబిలో కుటుంబాన్ని పోషించలేని దుర్భర జీవితాలను గడుపుతున్న చేనేత కార్మికులు ఆర్థిక సమస్యలతో, అనారోగ్యాలతో సతమతమవుతూ చస్తూబ్రతుకుతున్నారని మోహనరావు తెలిపారు. చేనేత కార్మికులకు పని చేసే రెక్కాడితే గానీ డొక్కాడని చేనేత కార్మికులు శక్తీ, నైపుణ్యం ఉన్నప్పటికీ రోజు వారీ పని లేక కుటుంబ పోషణకు మనీ లెండర్స్, మైక్రో ఫైనాన్స్ సంస్థల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు చేసీ, అప్పులను తీర్చలేని పస్థితుల్లో, చేనేత వృత్తి భరోసాను ప్రభుత్వాలు కల్పించకపోవడంతో వేరే ప్రత్యామ్నాయం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు మోహనరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలను అరికట్టేందుకు కార్మికులకు ఉపాధి భద్రతను కల్పించడం, సంక్షేమ పథకాలను అమలుచేయడం ద్వారా జీవన భద్రతను కల్పించాలని రాష్ట్ర చేనేత జన సమాఖ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నదని మాచర్ల మోహనరావు మీడియాకు తెలిపారు.

**పోరాటమే మార్గం**
**రాష్ట్ర చేనేత జన సమాఖ్య**

గత ఏడాది కాలంలో చీరాల ప్రాంతంలో 13 మందికి పైగా ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఆత్మహత్యల కొనసాగింపు చీరాల మండలం, రామకృష్ణాపురం గ్రామ చేనేత కార్మికులు గోలి నాగమల్లేశ్వరరావు అప్పుల బాధ తట్టుకోలేక, అప్పులు ఇచ్చిన ప్రైవేటు ఫైనాన్స్ వారి వేధింపులు తాళలేక, కుటుంబానికి భారం కాకూడదని మగ్గానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని సమస్యలతో వలయంలో వున్నా చేనేత కార్మికులు పరిష్కారం కోసం పోరాడి సాధించాలే కానీ ఆత్మహత్య చేసుకోవడమే పరిష్కార మార్గం కాదని చేనేత సమాజానికి రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు దేవన వీరనాగేశ్వరరావు అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధుల సమక్షంలో చట్టసభల్లో కార్మికుల సంక్షేమం కోసం, వృత్తి భరోసా కోసం, జీవన భద్రత కోసం పోరాడి చట్టాలు చేసేందుకు పోరాటంలో కలిసిరావాలని ఆయన చేనేత కార్మికులకు పిలుపునిచ్చారు. అందుకు రాష్ట్ర చేనేత జన సమాఖ్య కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ చేనేత గొంతుక వినిపిస్తుందని వీరనాగేశ్వరరావు తెలిపారు. చేనేత శాఖ అధికారులు తక్షణమే ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను విచారించి ప్రభుత్వం సహాయం అందించేందుకు, భవిష్యత్తులో ఆత్మహత్యలను నివారించి చీరాల ప్రాంతంలో ఉత్పత్తి - కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్, చేనేత శాఖ కమీషనర్ చొరవతీసుకుని ప్రభుత్వం చేనేత సమస్యను పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వీరనాగేశ్వరరావు డిమాండ్లు

- చేనేత కార్మికులకు రోజువారీ పని కల్పించడం ద్వారా ఉపాధి భద్రతను కల్పించడం కోసం చీరాల ప్రాంతంలో ఉత్పత్తి - కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

**చేనేతల అభ్యున్నతి కోసం.....**

ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలి. చీరాల ప్రాంతంలో చేనేత పార్కును ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు ఉపాధిని కల్పించడం ద్వారా జీవన భద్రతను కల్పించాలి. చేనేత రిజర్వేషన్ చట్టం 1985 (11 రకాలు) కచ్చితంగా అమలు చేయాలి. చేనేత రంగంలో సహకార వ్యవస్థను ప్రక్షాళన చేసి కార్మికులకు రోజువారీ పని కల్పించేందుకు అవసరమైన విధానాలను రూపొందించడం ద్వారా జీవన భద్రతను కల్పించాలి. చేనేత కార్మికుల ఆర్థిక సామాజిక అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయాలి. చేనేత ఉత్పత్తులకు ముడి సరుకులైన కాటన్, శిల్క్, జరీ యారన్లపై రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని ఇవ్వాలి. చేనేతలకు నేరుగా లబ్ధి చేకూర్చే త్రిఫ్ట్ కం సేవింగ్ పథకాన్ని అమలు చేయాలి.

# మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు మృతి బాధాకరం

క్లాపేటలో రెండవ లైన్ నందు డేవిడ్ రాజు స్వగృహంలో ఆయన పార్థివ దేహానికి మంత్రి బాల వీరాంజనేయ స్వామి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ డేవిడ్ రాజు ఎంపీపీ స్థాయి నుంచి కష్టపడి ఎదిగాడని అన్నారు. జెడ్పీ చైర్మన్‌గా ప్రకాశం జిల్లా అభివృద్ధి కృషి చేశారని, సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలు అందించారని మంత్రి కొనియాడారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటిస్తూ డేవిడ్ రాజు ఏ పదవిలో ఉన్నా ప్రతిక్షణం ప్రజాసేవకు పాటుపడ్డాడని ఉన్నారు. డేవిడ్ రాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పాలపర్తి డేవిడ్ రాజు మృతి పై మాగుంట సంతాపం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 26)

మాజీ శాసనసభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, దళితనేత స్వర్గీయ పాలపర్తి డేవిడ్ రాజు మరణ వార్త నాకు ఎంతో దిగ్భ్రాంతి కలిగించిందని ఎంపీ మాగుంట అన్నారు. పాలపర్తి డేవిడ్ రాజు కాంగ్రెస్, తెలుగుదేశం, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీల తరఫున శాసనసభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా తదితర ఎన్నో పదవులు నిర్వహించి ప్రకాశం జిల్లా ప్రజలకు ముఖ్యంగా దళితుల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసి ప్రజా నేతగా మంచి గుర్తింపు పొందారన్నారు. మంచితనానికి, మానవత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన లేని లోటు జిల్లాలో ముఖ్యంగా దళితులకు తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

## ఈఎస్ఐ కార్డులో వెంటనే ఇవ్వాలంటూ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

స్థానిక ఒంగోలు నగర మున్సిపల్ నాలుగో డివిజన్ వద్ద గేట్ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి మహేష్ మాట్లాడుతూ పార్శుద్ విభాగంలో ఉన్న రెగ్యులర్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ల పోస్టులో భర్తీ చేయాలని, ఆప్కాస్ నందు ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగాల నందు సుమారుగా 1000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులకు ప్రతి నెల వేతనంలో ఈఎస్ఐ కట్ అవుతుంది, కార్మికులకి, కుటుంబ సభ్యులకి వైద్యం పొందాలంటే ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చులు అవుతుంది. దీనిపై కార్మికులకి అదనపు భారమన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే, కార్మికులకి నేటికీ ఈఎస్ఐ కార్డులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ఉన్న ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డులో ఇవ్వాలని వైద్య సదుపాయం కల్పించాలని, పిఎఫ్ క్లయము పదేళ్ల నుంచి చనిపోయిన, రిటైర్, పని నుండి ఆగిపోయిన కార్మికులకి నేటికీ పిఎఫ్ క్లెయిమ్ అమౌంట్ అందలేదని అన్నారు. సరిచేయాలని పిఎఫ్ రికార్డ్ని సరి చేయాలని పదేపదే అడిగిన మున్సిపల్ యంత్రాంగం పట్టీ పట్టనట్లు ఉంటున్నారు. పీఎఫ్ కార్మికులు తీసుకోవాలన్న, పర్సనల్ లోన్లు తీసుకో వాలన్న, పిఎఫ్ పెన్షన్, క్లెయిం అమౌంట్ అందట్లేదన్నారు. కోవిడ్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, ఆప్కాస్‌లోకి తీసుకోవాలని 21000 వేతనం ఇవ్వాలని కార్మికులకు రెగ్యులర్‌గా పనిముట్లు, చీపుర్లు, పుష్కర్లు, దంతలు, బుట్టలు, సేఫ్టీ మెటీరి యల్ సబ్బులు, కొబ్బరి నూనె ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర్ కార్యదర్శి టి.విజయ, నాయకులు బి సుబ్బారావు, కె వెంకటేశ్వర్లు, యాకోబు, ఏలియా, కోటేశ్వరరావు, దావీదు, ప్రభుదాస్, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 26)

మండలంలోని హుస్సేన్ పురం గ్రామంలో టీడీపీ కార్యకర్త ఈర్ల గురవయ్య మే 21వ తేదీన మేడ మీద నుంచి పడి ప్రమాదానికి గురై చనిపోయారు. జరిగిన విషయంను అప్పటి పార్టీ ఇంచార్జి, ఈనాటి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వల్ల ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం రెండు లక్షల రూపాయలను



సోమవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సిఫార్సుతో అతని భార్య ఈర్ల చెన్నమ్మకి స్థానిక టీడీపీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, నాయకులు ఆవుల మాలకొండా రెడ్డి, తమ్మినేని పెద్దిరెడ్డి, డీలర్ రాచమళ్ళ రమణా రెడ్డి, పద్మనాభ రెడ్డి, కోలా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి సీఐ, ఎస్ఐ ని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)

పొదిలి పట్టణ నూతన సీఐ, ఎస్ఐలుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లు, వి వేమనలను సోమవారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పొదిలి సీఐని కలిసిన బిట్స్ కాలేజీ అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)

పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి వెంకటేశ్వర్లుని బిట్స్ కాలేజీ అధినేత జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. మండల జనసేన నాయకులు, వీరిశెట్టి జూనియర్ కాలేజీ కరెస్పాండంట్ మద్దుల శ్రీనివాసులు, వీరిశెట్టి జూనియర్ కాలేజీ అకడమిక్ డైరెక్టర్ కృష్ణంరాజు, కంభాలపాడు టిడిపి నాయకులు కల్లూరి రవికుమార్ రెడ్డి, నేలటూరి దిబ్బారెడ్డి, కంబాలపాడు జేఎస్పీ నాయకుడు భార్గవ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన కంభం ఎంపీటీసీ 2 రఫీ

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 26)

సాధారణ బదిలీలో భాగంగా బేస్తవారిపేట నుండి కంభం పోలీస్ స్టేషన్‌కి బదిలీ అయిన నూతన ఎస్సై నరసింహారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వచ్చిన వెంటనే ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించి ప్రజల పై మీరు చూపిస్తున్న చొరవ అభినందనీయం అని ఈ సందర్భంగా కంభం ఎంపీటీసి 2 రఫీ ఆనందం వ్యక్తం చేశారు.



# ఘనంగా శ్రీ నాగరప్పమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్ట

## శ్రీ నాగరప్పమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో వైసీపీ ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 26)

పిసిపల్లి గుదేవారిపాలెంలో శ్రీ నాగరప్పమ్మ తల్లి కొలుపులలో కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి,పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, వాకమల్లు రాజశేఖర్‌రెడ్డి, ముద్దపాడు సర్పంచ్ అరుణ రాజశేఖర్‌రెడ్డి, చెన్నూపాటి వెంకట్రావు, రేగుల బాలయ్య, శ్రీకాంత్ చౌదరి, మరెళ్ల సర్పంచ్ పరిమి వెంకట్రావు, రేగుల సుధాకర్, గుదే వీరయ్య, కుందూరు సుబ్బయ్య, మక్కెన బాలకృష్ణ, మన్నెం వెంకట్రావు, ఏనుగంటి సుబ్బారావు, గుదే కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు ఆదినారాయణరెడ్డి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కార భారతి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

- ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు
- పొన్నూరు వేంకట శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

చిన్నతనం నుంచే విద్యార్థుల్లో సనాతన ధర్మం గురించి తెలియజెప్పి భావిభారత పౌరులుగా, సంస్కారవంతులు తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సంస్కార భారతి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా కోటీస్‌మాల్ వద్ద సంస్కార భారతి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రుల మాటను జవదాటని కుమారుడుగా శ్రీకృష్ణపరమాత్మ బాలకృష్ణుడిగా తన లీలను ప్రదర్శించారన్నారు. సంస్కార భారతి జిల్లా ప్రముఖ పత్తి రంగమ్మన్నారు మాట్లాడుతూ దేశభక్తి, దైవభక్తి పెంపొందించే ఉద్దేశంతో సంస్కార భారతి పండుగలకు, స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే ఉత్సవాలను తమ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కార భారతి నిర్వహించే కార్యక్రమాలు సమాజాన్నిఉత్తేజపరిచే విధంగా ఉన్నందున తమ సంపూర్ణ సహకారాలు అందిస్తున్నట్లు కోటీస్ మాల్ అధినేత కోటి సూర్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, ఓరియంటల్ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ వి. చలపతిరావు, హెడ్‌మాస్టర్ పద్మావతి, రవి, పి.సురేష్, సంస్కృత పండితులు ఆనంద్, వి.హెచ్.పి. జిల్లా అధ్యక్షుడు తూనుగుంట మల్లికార్జునరావు, జంధ్యం రాధారమణగుప్తా తదితరులు పాల్గొన్నారు. చిన్నారులకు నిర్వహించిన శ్రీకృష్ణుని వేషధారణ పోటీలకు విశేష స్పందన లభించింది. అశ్వని కోలాట బృందం కృష్ణుడి పాటలకు చేసిన కోలాట ప్రదర్శన అక్కట్టుకుంది. పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. కృష్ణవేషధారులతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 26)

కనిగిరి పట్టణంలో సోమవారం ప్రభుత్వ వైద్యశాల నందు మదర్ థెరిస్సా జయంతి వేడుకలు మదర్ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు యస్ఎన్ రసూల్, పసుపులేటి అరుణోదర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఇస్కాన్ టెంపుల్ డైరెక్టర్ గుత్తి శ్రీధర్ పాల్గొని గవర్నమెంట్ హాస్పిటల్‌లో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేసిన విశ్వమాత మదర్ తెరిసా అని తన సేవలు ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తిని పేదల కోసం తోటి వారికి సహాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగము చేసి వ్యక్తి మదర్ తెరిసా అని వారు కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి అబ్దుల్ కలాం వైద్య బృందం, మదర్ సేవా సమితి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, థెరిసా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు, మాజీ కో ఆప్షన్ మెంబర్ పీర్ల మస్తాన్వలి ఆర్థిక సహకారంతో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే నర్సులకు, మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ , ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన డస్ట్ పిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి మురళి, కనిగిరి నియోజకవర్గం బీసీ సంఘ నాయకులు, మదర్ సేవా సమితి సభ్యులు ఈర్ల విజయరామరాజు, చెరుకూరి చిన్న కాశయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శీను, ఆర్యవైశ్య నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు, పి.నవకుమార్, మానస జెరాక్స్ పాతకోట రవి, ఉప్పుటూరి గురుస్వామి, షేక్ అబ్దుల్ సమద్, బాజీ పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 26)

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణ దేవాలయం నందు కృష్ణాష్ఠమి ఘణంగా నిర్వహించారు. ఆలయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు పూలమాల శాలువాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో గిద్దలూరు జెడ్పీటిసి బుడతా మధు, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, దేవాలయం మాజీ అధ్యక్షులు బైలడుగు బాలయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 26)

మండలంలోని సుబ్బరాజుకండ్రిగలో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా వేడుకలకు హాజరయ్యారు. నరసరాజు ఆధ్వర్యంలో గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామిని ఏ దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కోలాటం ఆకట్టుకుంది. సంప్రదాయం కళల పట్ల మక్కువ చూపుతున్న సుబ్బరాజు కండ్రిగ గ్రామస్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ముత్తయ్యరాజు, ఆర్ నారాయణస్వామి,జి వెంకటేశ్వరరాజు, యం.రామసుందరరాజు, ముఖ్య సీనియర్ నాయకులతో పాటుగా మండలం ముఖ్య నాయకులు యుగంధర్ రెడ్డి, నిర్మల్, పవన్, దశరధన్, హరి, సురేష్ నాయుడు, కుమార్, సురేష్ రెడ్డి, రమేష్ రెడ్డి,శివయ్య, శ్రీనివాసులు, గోవిందయ్య,గుత్తి త్యాగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ సభ్యులు ఏపీటీఎఫ్‌లో చేరిక








(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 26)

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పని విధానం, ఆశయాలు, లక్ష్యాలకు ఆకర్షితులై యుటిఎఫ్ సంఘం నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్‌రెడ్డి, కోనంకి అశోక్ కుమార్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎం రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కెవి శివయ్య సమక్షంలో ఎస్ జాకీర్ హుస్సేన్ నాయకత్వంలో దాదాపు 15 మంది సభ్యులు ఏపీటీఎఫ్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామసుందర్‌రెడ్డి, అశోక్ కుమార్ ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్రాలలోని ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి మోసగిస్తూ యుపిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానము తప్ప మరి ఏ ఇతర ప్రత్యామ్నాయలను అంగీకరించే ప్రసక్తి లేదని కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి యుపిఎస్‌ను ఉపసంహరించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాలక వర్గాలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమాన్ని మరచి రోజుకో విధానాన్ని అవలంబించటాన్ని ఏపీటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల విద్యారంగానికి తీవ్రంగా నష్టం కలిగించే జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి ,కేవీ శివయ్య రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకుండా పని సర్దుబాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని పదోన్నతులు కల్పించిన తరువాత మాత్రమే అవసరం మేరకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల నియామకాలు లేక ఉపాధ్యాయులు అందుబాటులో లేని పాఠశాలలకు వెంటనే విద్యా వాలంటీర్లను కేటాయించాలని, అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఏపీటీఎఫ్‌లో చేరిన యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎస్ .జాకీర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ ఆశయాలు, లక్ష్యాలు ,ఉద్యమ స్ఫూర్తి పోరాట పటిమకు ఆకర్షితులై ఏపీటీఎఫ్‌లో చేరుతున్నామని ఏపీటీఎఫ్ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేస్తామని అన్నారు. జాకీర్ హుస్సేన్ నాయకత్వంలో మధు ,నాగార్జున, రాజగోపాల్ ,ఫిదా హుస్సేన్ ,కాసీమయ్య, వీరన్న ,మురళి ,సురేష్ ,నాగార్జున రెడ్డి, హుసేన మియా ,ఖాసీం ,మల్లికార్జున ,సుదర్శన్ తదితరులు ఏపీటీఎఫ్‌లో చేరారు వీరిని ఏపిటిఎఫ్ నంద్యాల జిల్లా శాఖ సాదరంగా ఆహ్వానించి సభ్యత్వం ఇచ్చారు. వీరు ఉపాధ్యాయుల మాతృ సంఘమైన ఏపీటీఎఫ్‌లో చేరటం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సంఘ పురోభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్ .బాలనాగరెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు వీరేశ్వర్ రెడ్డి, దస్తగిరి భాష, తిమ్మారెడ్డి, మధు, రమేష్ ,రాములమ్మ, శైలజ ,మల్లేష్, వివిధ మండలాల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## పొదిలి నూతన ఎస్ఐని కలిసిన మానవ హక్కులు, అవినీతి నిరోధక సంఘం నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)

బి,జి మానవ హక్కుల సంఘం, అవినీతి నిరోధక సంఘం ఫౌండర్, జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లిఖార్జున రెడ్డి ఆదేశాల మేరకు సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్ దేవనంద నాయుడు ఆదేశాల మేరకు మార్కా పురం నియోజకవర్గం చైర్మన్ గౌడిపేరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పొదిలి మండల మహిళా విభాగం సభ్యురాలు ఎర్రంపల్లి కిరణ్మయి, టీమ్ సభ్యులు నేలపాటి బాలస్వామి, సముద్రాల మధు కుమార్, మంగళ నవీన్ కుమార్, కోపిల రాజేష్‌లు కలసి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వి.వేమనను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ గౌడిపేరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ పొదిలిలో ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

## మార్కెట్ యార్డులో పశువులను పరిశీలించిన సిఐ సురేష్





(షణ్ముఖవెలుగు, గిద్దలూరు, ఆగస్టు 26)

శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా సోమవారం సాయంత్రం గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో గోవులు వృషభరాజములకు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ పరిశీలించి పండ్లను తినిపించారు. పశువులను సంరక్షిస్తున్న పశు సేవకులను, బిజెపి, హిందూ సంఘాల నాయకులను అభినందించారు. కోర్టు నుంచి ఉత్తర్వులు రాగానే తరలించే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఎ.ఉదయ శంకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా మోర్చా కౌన్సిల్ సభ్యులు పీవీ రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ నారాయణ, బివి రామాంజనేయులు, శివపురం మురళీకృష్ణ , పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ శివపురం ఆంజనేయులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పొదిలి సీఐను కలిసిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)



పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వేమనను పొదిలి ఎంఆర్‌పీఎస్ దళిత నాయకులు వేల్పుల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేహిమియా మాదిగ, ఎలీషాబాబు ఆరోను, అరుణ్ జాన్, ఆంథోనీ దాసు, కొండయ్య లు పాల్గొన్నారు.




# ఈఎంఆర్ఎస్ స్కూల్లో జరిగిన ఘటన దాచడం బాధాకరం

## గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చౌటూరు శీనయ్య

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 26)

ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని ఓసిలి మండల కేంద్రంలో ఉన్న ఏకలవ్య మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులపై ఈనెల 14న జరిగిన ఘటన నేటి వరకు వెలుగులోకి రానీయకుండా మరుగున దాచడం బాధాకరమని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చౌటిరి సీనయ్య పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక వెన్నెల కంటి రాఘవయ్య భవన్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో విద్యార్థులపై దాడులు, ఏమైనా చర్యలను వెలుగులోకి రానీయకుండా దాచడం సమంజసం కాదన్నారు. ఓసిలిలో ఇద్దరు విద్యార్థులపై హిందీ లాంగ్వేజ్ ఉపాధ్యాయురాలు (పిఈటి) విద్యార్థులు ఆలస్యంగా వచ్చారనే నెపంతో అందుబాటులో ఉన్న కర్రను తీసుకొని విచక్షణ రహితంగా తగదని హెచ్చరించారు. అదేవిధంగా సాగర్ ఉపాధ్యాయురాలు ఒక మహిళ విద్యార్థులపై కూడా చేయి చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఈ విషయమై నెల్లూరు నగరంలో ఉన్న ఐటీడీఏ కార్యాలయ ప్రాజెక్ట్ అధికారికి విన్నవించుకున్నా సదరు పాఠశాల తమ పరిధిలోకి రాదని చెప్పడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇప్పటికైనా ఏకలవ్య మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులపై జరుగుతున్న దాడుల విషయమై విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి బాధ్యులైన ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకొని బాధిత విద్యార్థులకు తగిన వైద్య సేవలు అందించి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్రమైన ఉద్యమాలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గందళ్ళ బాలకృష్ణ, ఇండ్ల రవి, తిక్కవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు










**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)**

శ్రీ పొదిలికొండ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కృష్ణ గోసంరక్షణ సేవా సంఘం రథం రోడ్ పొదిలిలో ఈ నెల 26వ తేదీన సోమవారం కృష్ణాష్టమి వేడుకలు గోశాల అధ్యక్షులు అప్పల శంకర్రావు, ప్రధాన కార్యదర్శి కాకర్ల జగదీశ్వర్ రావు, కోశాధికారి అంగులూరి నాగరాజు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గోశాల నందు గాయత్రి హోమం, గోపూజ, గో తులాభారం , చిన్నపిల్లల కోలాట భజనలతో, నిర్వహించారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాదం 4,000 మందికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే నారాయణ రెడ్డి తనయుడు విగ్నేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్ని పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాలుడు పై కుక్కల మెరుపు దాడి

## ప్రజల మాటలను పెడచెవిన పెట్టిన ఉన్నతాధికారులు




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 26)**

మండల కేంద్రమైన ఉలవపాడు పంచాయతీ పరిధిలోని కొల్లూరుపాడు ఆది ఆంధ్ర కాలనీలో పందిటి బెన్నిష్ అను విద్యార్థి సోమవారం స్కూల్‌కు సెలవు దినము అవడంతో వారి ఇంటి వద్ద తోటి విద్యార్థులతో కలసి ఆటలాడుకొనుచున్న సందర్భంగా వీధి కుక్కలు పందిటి బన్నిష్ పై దాడి చేశాయి. ఒక చెయ్యి బాగాన వీధి కుక్కలు పట్టుకొని వదిలిపెట్టకుండా గాయపరిచాయి. ఇది గుర్తించిన వారి తల్లిదండ్రులు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. ఎన్నో రోజులుగా ఉలవపాడు మండలంలోని పలు గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్న ఎన్నో పత్రికలలో వార్తలు వస్తున్నా ఉన్నత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈరోజు కొల్లూరుపాడు లో రేపు ఉలవపాడులో మరో రోజు మరో ఊరిలో కుక్కల భయంతో బిక్కుబిక్కుమంటు ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు ప్రజల మాటలను పెడచెవిన పెడుతున్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల భారీ నుండి రక్షణ కలిగించే విధంగా చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీకృష్ణ గోసంరక్షణ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 26)**

పొదిలి పట్టణం దర్శి రోడ్డులోని శ్రీకృష్ణ గోసంరక్షణ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపూజ, గాయిత్రి హోమం నిర్వహించారు. భక్తులు గోవులకు పండ్లు, పచ్చి గ్రాసం పెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, గురూజీ ఒంగోలు ఫణి కిషోర్, శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాచీన భారతీయ సంస్కృతి సంపదలకు, ప్రతీక గోమాత అని, మానవజాతికి, భారతీయులకు అనాది నుంచి మనకు ఉపకారం చేసే జంతువు, మనకు తల్లి, ఆరాధ్య దేవత గోమాత అంటూ గోమాత యొక్క విశిష్టత వివరించారు. గోమాతకు గ్రాసం వేసి ప్రార్థిస్తే చేసిన పాపాలు, దోషాల నుండి విముక్తి కలుగుతుందని పవిత్ర వేద గ్రంథాలలో ఉన్నట్లు వివరించారు. గోశాల గౌరవాధ్యక్షులు అప్పల వెంకట సత్యనారాయణ గోశాల స్థాపన, నిర్వహణ తదితర విషయాలు గురించి వివరించారు. పట్టణ ప్రముఖులు, గౌరవ అధ్యక్షుడు అప్పల శంకరరావు, కార్యదర్శి కాకర్ల జగదీశ్వర రావు, ట్రెజరర్ అంగులూరి నాగరాజు, యాగాల వెంకట మోహన్ రావు, ఆకుపాటి లక్ష్మణరావు, పట్టణ ప్రముఖులు తదితరులు గోపూజ, గాయిత్రి హోమం, ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పోలీస్ సిబ్బంది, ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

## ఎస్పీ ఏఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)**

జిల్లాలోని ప్రజలకు, పోలీస్ సిబ్బంది, మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సోమవారం ఓ ప్రకటనలో శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టసుఖాలు, గెలుపోటములు సమస్థితిలో చూడటమే శ్రీకృష్ణ తత్వమని, ఇది అందరికీ స్ఫూర్తిదాయకం, ఆచరణీయమన్నారు. జిల్లా ప్రజలు ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో పర్వదినాన్ని జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాలలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామన్నారు.

# శాంతి, సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ థెరిస్సా జీవితం

## మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 26)**

మదర్ థెరిస్సా 114 జయంతిని పురస్కరించుకొని మదర్‌థెరిస్సా సేవాసమితి మాచర్ల వారు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు మదర్ తెరిసా సేవలను కొనియాడుతూ శాంతి, సహనం, ప్రేమకు ప్రతిరూపాలు అని చెప్తూ మదర్ తెరిసా జీవితం మనందరికీ ఆదర్శం కావాలని కొనియాడారు. ఈ సమావేశంలో మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు గాదె కిరీట్ రెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిస్సా గురించి చెబుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అదే విధంగా మంచి పని కి మించిన పూజ లేదు. మానవత్వానికి మించిన సంపద లేదు అని చెప్తూ మనిషికి మరణము ఉంటుంది కానీ మానవత్వానికి మరణం లేదు అని చెప్తూ మదర్ థెరిసా జీవితం మనందరికీ ఆదర్శం కావాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖ లాయర్ నాగిరెడ్డి మాట్లాడుతూ మనం కూడా చేతనైనంత సహాయం వృద్ధులకు, అనాథలకు చేయాలని చెప్పారు. ఈ సమావేశానికి ముత్యాల పాపిరెడ్డి, కసిరెడ్డి శాంతిరెడ్డి, రిటైర్డ్ టీచర్ చంద్రయ్య, కేలం ఆదినారాయణ, ఉప్పుతోళ్ల రమేష్, జే శ్రీనివాసరావు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ సమాజంలో కులాల పాత్ర అమోఘం

## సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్



**(షణ్ముఖ వెలుగు, పెద్దదోర్నాల, ఆగస్టు 26)**

హిందూ సమాజంలో కులాల పాత్ర అమోఘం అని సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ వ్యాఖ్యానించారు. మండలంలోని స్థానిక శివసదనం లో వివిధ కులాల పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆరెస్సెస్ ఖండ కార్యవాహ్ తంగిరాల కిషోర్ రెడ్డి అధ్యక్షత వహించారు. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి కులం గొప్పదే అని,ఏ కులము ఎక్కువ కాదు,ఏ కులము తక్కువ కాదు అని స్పష్టం చేశారు. మన కులం మనకు గొప్ప అని మన ఇంట్లో అనుకోవాలి,సమాజంలో అన్ని కులాలు సమానం అని భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరెస్సెస్ సంపర్క ప్రముఖ్ కాళంరాజు రామకృష్ణ, తంగిరాల సీతారెడ్డి, గ్రామాల నుంచి వివిధ కులాల వారు హాజరయ్యారు.

# దోర్నాల ఎస్ఐని కలిసిన హీరో షోరూం గోపీ

**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, ఆగస్టు 26)**

పెద్ద దోర్నాల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెలగా మహేష్‌ని హీరో షోరూం అధినేత బెల్లంకొండ గోపి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# 27న శ్రీగిరిలో గోకులాష్టమి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

ఈ నెల 27వ తేదీ మంగళవారం గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సి.వి.రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు తెలిపారు. ఉదయం 8 గంటలకు గోపూజ, శ్రీవారికి ప్రత్యేక ప్రసాదాల నివేదన, యాదవ రాజులకు సన్మాన కార్యక్రమం జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# సిడిసి డీన్‌కు శుభాకాంక్షలు తెలిపిన విద్యా సంస్థల నిర్వాహకులు మర్యాద పూర్వకంగా కలిసిన అధ్యాపకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 26)

ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో హిస్టరీ డిపార్టుమెంటు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ జి.సోమశేఖర్ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ (సి.డి.సి) డీన్‌గా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా బెల్లంకొండ విద్యా సంస్థలు సి.ఎస్.పురం, పామూరు పొదిలి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలిలోని వీరిశెట్టి విద్యాసంస్థలు డైరెక్టర్ వి.కృష్ణమ రాజు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఉలవపాడు వైస్ ప్రిన్సిపల్ గంటా సాయి సురేష్, బెల్లంకొండ కాలేజ్ అధ్యాపకులు పోకల లక్ష్మీ దీపక్ తదితరులు కూడా ఆయనను కలిసి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, ఆగస్టు 26)

టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పొందూరు గ్రామంలో పోలీసులకు దాడి చేసి సోమవారం ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. ఎస్ఐ నాగమల్లేశ్వరరావు కథనం ప్రకారం పొందూరు గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.11,138 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామన్నారు.

# జిల్లాకు సంబంధించి జిల్లా గనులు, భూగర్భ శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ తనిఖీలు

**మూడు గంటలకు పైగా రికార్డులను తనిఖీ చేస్తున్న ఏసీబీ అధికారులు**

**తనిఖీల్లో పాల్గొన్న ఏసీబీ డీఎస్పీ శిరీష, సిబ్బంది**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 26 )

నెల్లూరు జిల్లాలో జరిగిన అక్రమ మైనింగ్ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని వస్తున్న వార్తలతో ఇప్పుడు ఏసీబీ అధికారులు రికార్డులు తనిఖీ చేయడంతో ప్రత్యేకత సంతరించుకుంది. ఒక్క సైదాపురం మండలంలోని పదివేల కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ జరిగిందంటూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరి కొంతమంది ఇప్పటికే ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. నెల్లూరు జిల్లా మైనింగ్ డిడి శ్రీనివాసరావును ఎసిబి డిఎస్పి శిరీష ప్రశ్నించారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే రికార్డులు తనిఖీ చేస్తున్నామని తెలియజేసిన అధికారులు ఈ తనిఖీలు మరింత సమయం జరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. తనిఖీలు పూర్తయ్యాక పూర్తి వివరాలు మీడియాకు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# కేసులకు భయపడం- మాజీ మంత్రి కాకాణి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 26)

నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి భారీగా అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. వెంకటాచలం బీజేపి మండల కార్యదర్శి పిల్లిపోగు పెంచలయ్య విలేకరుల సమావేశం నిర్వహించి, సోమిరెడ్డి వల్ల తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజల ముందు స్పష్టంగా చెప్పాడు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కోసం చంద్రమోహన్ రెడ్డి 3 లక్షల రూపాయలు డిమాండ్ చేశాడని బి.జె.పి.నేత పెంచలయ్య ఆరోపించాడన్నారు. అయ్యా సోమిరెడ్డీ!, నేను అంత ఇచ్చుకునే ఆర్థిక స్థితి తనకు లేదని, అంత సొమ్ము ఇవ్వాలంటే, అవయవాలు, రక్త–మాంసాలు అమ్ముకోవల్సిందేనని చెప్పినా, సోమిరెడ్డి కనికరించలేదని ఆరోపించాడు. ఎన్నికలకు 100 కోట్లు ఖర్చయ్యింది కాబట్టి పోస్టుకు 3లక్షలు ఇవ్వాల్సిందేనని తెగేసి చెప్పడంతో, మనస్థాపానికి గురయ్యానని పెంచలయ్య విలేకరులతో తన గోడు చెప్పుకున్నాడు. ఒక దళితుడు ఆవేదన వెలబుచ్చితే, అతని ఆవేదనను పట్టించుకోకుండా, నగదు చేతులు మారాయనని అనడం తన పార్టీ పెద్దలే నిందలు వేయడం బాధాకరమన్నారు. తెలుగుదేశం నాయకులు మేము చేయించినట్లు ఆరోపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తులో ఉన్న బిజెపి పార్టీకి మాకు ఏం సంబంధమన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఉంది ..మా ఫోన్లపై నిఘా పెట్టారు. నేను పెంచలయ్యతో మాట్లాడినట్లు నిరూపించగలరా! సోమిరెడ్డి నిజాయితీపరుడినని నిరూపించుకోవాలి. సోమిరెడ్డి బిజెపి నాయకుడిని బ్రతిమిలాడినా, నిజాయితీగా జరిగిన విషయంపై గట్టిగా నిలబడ్డాడు. బిజెపి నాయకులు చేత మాట్లాడించిన



సోమిరెడ్డి దళితుడైన పెంచలయ్యపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా చేశాడు.పెంచలయ్య ఆరోపణలపై సోమిరెడ్డి వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయించాడు.ఒక దళిత సోదరుని ఆవేదనను ఫార్వర్డ్ చేసినందుకు నాపై కసు పెట్టారు. పోలీసు కేసులకు భయపడమని కాకాణి అన్నారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడినా, అక్రమాలకు పాల్పడినా మాట్లాడకూడదా.. సోమిరెడ్డి పై ఇతరులు చేసిన ఆరోపణలను ఫార్వర్డ్ చేయడం తప్పా!, కేసులు పెడతారా..! అధికారంలో ఉన్నప్పుడు బెదిరించడం.. అధికారంలో లేనప్పుడు బ్లాక్ మెయిల్ చేయడం సోమిరెడ్డి నైజం. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు.. అంగన్వాడి పోస్టులు..రేషన్ డీలర్లు.. షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలను అమ్ముకున్నాడు. ఇప్పుడు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఉద్యోగుల బదిలీలకు కూడా డబ్బులు తీసుకుంటున్నారు. సోమిరెడ్డి, ఏ.పి.జెన్కో కు చెందిన యాష్ పాండ్ బూడిదకు సంబంధించిన బల్కర్ల ద్వారా నెలకు 16 లక్షల రూపాయలు మామూళ్లు తీసుకుంటున్నాడు. సర్వేపల్లి నియోజకవర్గంలో లేఔట్ యజమానులను బెదిరించి మామూళ్లు వసూలు చేసుకుంటున్నాడు. లేఔట్లు వేసిన వాళ్లందరూ నా బినామీలు అన్నారు. లేఔట్లన్నీ ధ్వంసం చేసింది నిజమా కాదా.. సోమిరెడ్డి ఇప్పుడు డబ్బులు తీసుకొని.. వాటికి అనుమతులు ఇస్తున్నాడు. సోమిరెడ్డి అవినీతిని ప్రశ్నిస్తే, ఏమీ చేయలేక కేసులు పెడుతున్నాడు. కేసులకు భయపడం.. భయపడితే రాజకీయాల్లో ఉండగలమా! సోమిరెడ్డి చేసే అవినీతి పనులకు సంబంధించి 100 రోజుల తర్వాత ఒక ప్రకటనను విడుదల చేస్తామన్నారు. ఇరిగేషన్ పనులను పరిశీలించడం, కాంటాక్టర్లను బెదిరించి..మామూళ్లు వసూలు చేయడం సోమిరెడ్డికి అలవాటు. ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేశాడు. ఎస్.ఎన్.జె.డిస్టిలరీస్ నుంచి నేను మామూళ్లు తీసుకున్నానని సోమిరెడ్డి ఆరోపించాడు,దమ్ముంటే నిరూపించాలి. సోదిరెడ్డి, సొల్లు రెడ్డి, సరసాల రెడ్డి, శృంగార రెడ్డి, సరదాల రెడ్డి గా పిలుచుకునే సోమిరెడ్డి ఇంటి పేరెంటో తానే చెబితే మాకు తెలుస్తాది. సోమిరెడ్డి లాంటి అవినీతి బ్రతుకు బతికే వాళ్ళు రాష్ట్రంలో అరుదుగా ఉంటారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఇసుక, గ్రావెల్, మట్టి ని అక్రమ రవాణా చేసి దోచుకుంటున్నాడు. సోమిరెడ్డి చేస్తున్న అక్రమాలపై, అవినీతిపై విచారణ చేస్తే ఎవరు దోషి అనే విషయం తెలుతుందన్నారు.

# 40వ రోజులుగా అన్నదాన కార్యక్రమం

## జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగింపు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 26)

ఒంగోలు నగరంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో 40వ రోజులుగా అన్నదాన కార్యక్రమాన్ని జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. 40వ రోజు సోమవారం నాడు అన్నదాన కార్యక్రమానికి అయినాబత్తిన వెంకట సుబ్బారావు సాకారంతో పేదలకు కూలీలకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయినాబత్తిన వెంకట సుబ్బారావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జడ బాల నాగేంద్ర ఒంగోలు నగరంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించడం అభినందనీయం అన్నారు. ఆయన స్ఫూర్తితో ఈరోజు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించామని తెలిపారు. ఈ సందర్భంగా జడ బాల నాగేంద్ర మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నేడు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించిన అయినాబత్తిన వెంకట సుబ్బారావు, కాంట్రాక్టర్ సుబ్బారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాలపర్తి పార్థివ దేహానికి అక్కి పుల్లారెడ్డి నివాళి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 26)

ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు పార్థివదేహానికి సోమవారం మధ్యాహ్నం గిద్దలూరు వైఎస్సార్ సీపీ నాయకులు అక్కి పుల్లారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కి పుల్లారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో నైతిక విలువలకు ప్రాధాన్యతనిచ్చిన గొప్ప వ్యక్తి డేవిడ్‌రాజు అని అన్నారు. పాలపర్తికి కొమరోలు టిడిపి నాయకులు రమణయ్య నివాళులు అర్పించారు.

# మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజుకు ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇంచార్జి, ఆగస్టు 26)

యర్రగొండపాలెం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాలపర్తి డేవిడ్ రాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. దీంతో యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్లో సోమవారం ఎన్టీఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళా పరిషత్ వ్యవస్థాప అధ్యక్షుడు డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు సారథ్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాలపర్తి డేవిడ్ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మాజీ సమితి అధ్యక్షుడు వేగినాటి కోటయ్య తర్వాత యర్రగొండపాలెంలో ఆ స్థాయిలో అభివృద్ధి చేసింది ఒక డేవిడ్ రాజేనని తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలో అంబేద్కర్ భవనం, క్రీడా వికాస కేంద్రం, ఆడిటోరియం, బాలికల వసతి గృహం, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్కు రూప కల్పన,రూ.2.20 కోట్లతో మిల్లంపల్లి దేవాలయానికి వెళ్లే రోడ్డును అభివృద్ధి పరిచారు. ఇలా చిరస్థాయిగా గుర్తుండే కార్యక్రమాలు చేపట్టి అందరివాడుగా పేరు సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన లేని లోటు తీరనిదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెడబలిమి అచ్యుతరావు, సంజీవరెడ్డి, కాశయ్య గౌడ్, బిజెపి నాయకులు దొంతా బాదరయ్య గౌడ్, విశ్రాంత ఉద్యోగులు ఐజయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# "ఎస్ఎల్‌వి ఎస్టేట్స్"లో తక్కువ ధరకే ప్లాట్స్ డాక్టర్ కె.బాబు ఆగస్టస్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 26)

నెల్లూరు నుంచి పొదలకూరుకు వెళ్లే రహదారిలో నెల్లూరు నుంచి కేవలం 10కిలోమీటర్ల దూరంలోనే ఎస్ ఎల్‌వి ఎస్టేట్స్ లేఅవుట్ లో తక్కువ ధరకే ప్లాట్స్ అందుబాటులో ఉన్నాయని, ప్లాట్స్ కొనుగోలు చేసే వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే బాబు ఆగస్టస్ పేర్కొన్నారు. ఎస్ఎల్‌వి ఎస్టేట్స్ లేఅవుట్ బోచర్లను శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే బాబు ఆగస్టస్, శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెటింగ్ సిబ్బంది కలసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ కే బాబు ఆగస్టస్ మాట్లాడుతూ ఎస్ఎల్ వి ఎస్టేట్స్ లేఅవుట్ డిటిసిపి అనుమతి కలిగి ఉందన్నారు. ఈ లేఔట్ 60 ఎకరాల్లో ఉందని, మొత్తం 675 ప్లాట్స్ ఉన్నాయన్నారు. ఈ లేఅవుట్ కు నెల్లూరు నుంచి కేవలం 15నిమిషాల్లోనే చేరుకోవచ్చని, ఈ లేఔట్‌లో సుమారు 20 సంవత్సరాల కాలము నుంచి ఉన్న మామిడి చెట్లు ఉన్నాయని, ఆహ్లాదా వాతావరణంలో విశాలమైన పార్కులు,మంచినీటి,డ్రైనేజీ, రవాణా సౌకర్యం ఇప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర కాలనీలో యువకులకు అవగాహన కార్యక్రమం

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన
- బెట్టింగులు మద్యం గంజాయి వాటిపై కాలనీ యువకులకు ఎస్ఐ మహేంద్ర ప్రత్యేకంగా సూచనలు
- ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగించాలని ఎస్ఐ మహేంద్రా సలహా
- సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య ఆదేశాలతో ఎస్ఐ మహేంద్రా
- యువకులకు ప్రత్యేకంగా కాలనీ యువకులతో సమావేశం



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 26)

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర కాలనీలో మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర తన క్రింది స్థాయి సిబ్బందిని వెంటబెట్టుకుని ఇదే కాలనీలో నివాసం ఉంటున్న యువకులతో ప్రత్యేకంగా గత రెండు రోజుల నుంచి పైగానే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాడు. మరి ముఖ్యంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య ఆదేశాల మేరకు ఎస్సై మహేంద్రా గ్రామాల్లో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగించాలని పోలీసులు ప్రజలు కలిసి మెలిసి ఉండాలని ఎస్సై మహేంద్రా ప్రజలలో కలిసిమెలిసి తిరుగుతున్నారు. మరి ముఖ్యంగా కాలనీవాసులకు గత రెండు రోజుల క్రితం నుంచి ఇదే కాలనీకి చెందిన యువకులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాడు మరి ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ప్రతి ఒక్కరు ఉండాలని ఆయన తెలిపారు. వాహనం నడిపే ప్రతి వ్యక్తి మద్యం సేవించి వాహనం నడిపినట్లు అయితే తొలిసారి పట్టుపడితే 1000 రూపాయలు పెనాల్టీ వేసి హెచ్చరించి పంపుతామని ఎస్సై మహేంద్రా అన్నారు. రెండోసారి పట్టుబడితే ఎలాంటి అడుగు వెనక్కి వేయకుండా పోలీస్ యాక్ట్ రూల్స్ ప్రకారం జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు మద్యం సేవించిన సదరు వ్యక్తిపై కేసు బనాయించి వాహనం సీజ్ చేస్తామని ఎస్సై



మహేంద్రా హెచ్చరించారు. ఎవరైనా పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయాలి అనుకుంటే భయపడకుండా నేరుగా ఎస్సై మహేందర్‌ని స్వయంగా కలిసి తన సమస్యలను విన్నపించి వాటికి పరిష్కారం మార్గం చూపుతామని ఎస్ఐ మహేంద్ర కాలనీవాసులకు తెలియజేశారు సింగరాయకొండ పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ట్రాఫిక్ సమస్య పూర్తిగా పరిష్కరించిన ఘనత సింగరాయకొండ పోలీసులకు దక్కిందని అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేకంగా వారి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీట్ బీట్ కానిస్టేబుల్ లను వెంటబెట్టుకొని ఎస్సై మహేంద్రా పట్టణంలోని మెయిన్ రోడ్ లో మూడు పూటలు రోడ్డుకు రెండు ప్రక్కల ముగ్గు పోసిన అవతలే చిరు వ్యాపారస్తులు తమ తమ వ్యాపారాలు చేసుకోవాలని ఏమాత్రం లక్ష్మణ రేఖ గీత దాటితే ఎలాంటి హెచ్చరికలు లేకుండా పోలీస్ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చిరు వ్యాపారస్తులకు ఎస్ఐ మహేంద్ర సున్నితంగా హెచ్చరించారు. దీంతో గత వారం రోజుల నుంచి సింగరాయకొండ పోలీసులు ట్రాఫిక్ సమస్య పై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఇదే తరహాలో ప్రతిరోజు మూడు పూట్ల ట్రాఫిక్ సమస్యపై ప్రజలకు ఇబ్బంది లేకుండా స్వయంగా ఎస్ఐ మహేంద్ర పర్యవేక్షిస్తున్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య ఆదేశాల మేరకు ఎస్సై మహేంద్రా పట్టణంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రతి ఒక్కరు మండల పరిధిలోని 10 గ్రామపంచాయతీలలో పాటించినట్లయితే నేరాలు ఘోరాలు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చునని ఎస్ఐ మహేంద్ర ప్రజలకు తెలియజేస్తున్నాడు. వాస్తవానికి సింగరాయకొండ మండలానికి ఇంత గొప్ప మనసున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ హజ రత్తయ్య, సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర సింగరాయకొండ లో తమ విధులు నిర్వహిస్తున్నారంటే మండల ప్రజలు వారి పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గత వారం రోజుల క్రితం పైగానే ప్రజలకు పోలీసులపై పూర్తిస్థాయిలో మంచి అవగాహన కల్పిస్తున్న పోలీస్ యంత్రాంగాన్ని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.

## చదువుతో పాటూ క్రీడలూ ముఖ్యమే క్రీడలతో మానసిక ఉల్లాసం







(షణ్ముఖ వెలుగు, పొదలకూరు, ఆగస్టు 26)

అంకుపల్లిలో అద్భుతంగా బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో క్రీడలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి జరుగుతుండటం శుభపరిణామమన్నారు. పొదలకూరు మండలం అంకుపల్లిలో రెండు రోజుల పాటు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్ విజేతలకు బహుమతులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందించారు. విజేతలతో పాటు ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానంలో నిలిచిన జట్లకు జ్ఞాపికలతో పాటు నగదు ప్రోత్సాహకాలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అందించారు.

## బీజేపీ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశానికి గిద్దలూరు నాయకులు హాజరు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 26)

యర్రగొండపాలెంలో జరిగిన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశానికి గిద్దలూరు బిజెపి నాయకులు పాల్గొన్నారు. జిల్లాలో బిజెపి సభ్యత్వాలు మరియు క్రియ శీల సభ్యత్వాల గురించి చర్చించడం జరిగిందన్నారు. సభ్యత్వాల కార్యక్రమం వచ్చే నెల2వ తేదీ నుండి మొదలయ్యి పదో తేదీ వరకు జరుగుతుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు జిల్లా మండల గ్రామ బూతు స్థాయిలోకి తీసుకువెళ్లి సభ్యతత్వాలను చేర్పించవలసినదిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇన్చార్జి, సభ్యతత్వాల రాష్ట్ర ఇన్చార్జి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి. జిల్లా ఇన్చార్జి పి. రవిశంకర్ నరాల శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జైవీ నారాయణ, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, ఖమ్మం మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సూరేపల్లి చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై డస్ట్‌తో ద్విచక్ర వాహనదారుడికి గాయాలు





(షణ్ముఖ వెలుగు, బేస్తవారపేట, ఆగస్టు 26)

మండల కేంద్రంలో హైవే రిపేరు పేరుతో రోజుల తరబడి డస్ట్ చిప్స్ నిర్లక్ష్యంగా వదలి పెట్టడంతో టూవీలర్స్ వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. సోమవారం ఇస్లాం పేటకు చెందిన సుభాని గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## రక్తం కక్కుకుని మృతిచెందిన వృద్ధుడు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 26)

పట్టణంలోని ఎప్పటి లాగానే రోజు ఉదయం పనికి వెళ్లాలని పలుగూ పార చేతబట్టి పనికి వెళ్తూ వెళ్తూ దారి మధ్యలోనే రక్తం పడి వృద్ధుడు చనిపోయిన ఘటన మాచర్ల పట్టణంలోని 30వ వార్డులో బస్టాండ్ వెనుక ప్రాంతంలో సోమవారం జరిగింది. పట్టణంలోని 30వ వార్డుకు చెందిన ఓర్సు సుంకయ్య(70) ప్రతిరోజూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం ఉదయం పలుగు, పార చేతబట్టి ఇంటి నుండి పనికి బయలుదేరి ఇంటికి కొద్ది దూరంలోనే ఇళ్ళ మధ్య రక్తం కక్కి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన కళ్ళారా చూసిన ఆ ప్రాంతవాసులు చలించి పోయారు. మృతుడికి భార్య నక్షత్రం, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



## జిల్లా సమస్యలు పరిష్కరించాలి

### రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు వి సూర్య నారాయణ రాజుకు వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 26)

బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు వి.సూర్య నారాయణ రాజు, వారధి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిలారు దిలీప్ కుమార్‌కి వారధిలో విన్నవించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ ప్రకాశము జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలపైన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఒంగోలు జిల్లాకు చెందిన వైసీ యోగయ్య యాదవ్ జిల్లలో 4 ముఖ్య సమస్యల గురించి ఈరోజు వారధి కార్యక్రమంలో సమస్యను సమర్పించారు. ప్రధానంగా ఒంగోలు జిల్లాలో ఒంగోలు అసెంబ్లీ పరిధిలో నకిలీ స్టాంపు పేపర్లతో దొంగ రిజిస్ట్రేషన్లు చేసుకుని సుమారు 300 కోట్ల రూపాయల భూమిని చేశారు. ఈ దందా అంతా అప్పటి వైసీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి కనుసన్నుల్లో జరిగింది. అప్పటి ప్రభుత్వం సిట్ ఏర్పాటు తూ తూ మంత్రంగా విచారణ జరిపి అసలు నేరస్తులను వదిలేసి చిన్న చిన్న వారిమీద కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఈ భూ దందా మీద సమగ్ర విచారణ జరపాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్ట్ తక్షణమే పూర్తి చేయడం ద్వారా సుమారు ఒక లక్ష ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించవచ్చు. మార్కాపురం, కనిగిరి, నియోజకవర్గాలకు తాగునీరు అందిచవచ్చు. కందుకూరు, ఒంగోలు కొత్తపట్నం బీచ్ దగ్గర అనేక మంది మత్స్యకారుల కుటుంబాలు చేపల వేటే జీవనాధారంగా జీవిస్తున్నారు. కొత్తపట్నంలో మంజూరై ఉన్న ఫిషింగ్ హార్బర్‌కు నిధులు ఇచ్చి పూర్తీ అయ్యేవిధంగా చూడాలని కోరారు. ఒంగోలు జిల్లలో రామాయ పట్నం పోర్టు పనులు నత్త నడకన జరుగుతున్నాయి. ఈ పోర్టును త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.




## జనసేన ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 26)

నెల్లూరు సిటీ బాలాజీ నగర్ జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో ఏసీ సుబ్బారెడ్డితో జనసేన నాయకులు గునుకుల కిషోర్,దుగ్గిసెట్టి సుజయ్ బాబు పాల్గొన్నారు. ధర్మం దే గెలుపు.. ధర్మం కోసం యుద్ధం చేయాల్సిందే అని ప్రబోధించిన మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీ కృష్ణ అష్టమి సందర్భంగా సింహపురి వాసులందరికీ శుభాకాంక్షలు గత 29 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా నిర్విరామంగా ఐదు రోజులు వేడుకను శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న కొట్టే వెంకటేశ్వర్లు అన్న, టీం కి అభినందనలు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com